# రాక్షస పాలనకు బుద్ధి చెబుతాం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

గంభీరావుపేట, ఏప్రిల్ 18: ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన చేస్తున్నదని, రామన్న దండుతో రాక్షస పాలనకు బుద్ధి చెబుతామని మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం పార్టీ నేతలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేవలం మా నేతలు ఫ్లెక్సీల్లో ఎమ్మెల్యే రామన్న ఫొటో పెట్టలేదంటేనే కాంగ్రెస్ నేతలు అంతగా ఉలిక్కిపడుతున్నారన్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ నేతల వద్ద బాగా పైసలు ఉండచ్చు కాని అంతకంటే పదింతలు ఎక్కువగా గ్రామ గ్రామాన బీఆర్ఎస్ సైనిక బలం మాకు ఉందన్నారు. దానికి నిదర్శనంగానే నిన్న బీఆర్ఎస్ నేతలపై జరిగిన దాడిపై ఒక్కసారిగా నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ నేతలు గంభీరావుపేట చేరుకున్నారని వారు గుర్తు చేశారు. నేతలు కొందరు గతంలో తమ సొంత వ్యాపారాల కోసం అధికార పార్టీ బీఆర్ఎస్‌లో కొనసాగి మొన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందులో చేరి తిరిగి బీఆర్ఎస్ నేతలపై దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. అధికార యంత్రాంగం ఇప్పటికైనా తమ ప్రవర్తన మార్చుకుని ప్రభుత్వ ఫ్లెక్సీల్లో ప్రొటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫొటో పెట్టాలన్నారు. ఈ విషయంపై మా నేతలు అధికారులను ప్రశ్నిస్తే కాంగ్రెస్ నేతలు దాడులు చేయడం తగదని, రానున్న రోజుల్లో అలాంటి చర్యలకు పాల్పడితే మా రామన్న దండుతో తగిన సమాధానమిస్తామని వెంకటస్వామి గౌడ్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలు, మోసపూరిత హామీలను పక్కాగా అమలు చేయాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వెంకటియాదవ్, గోగు లింగంయాదవ్, లక్కిరెడ్డి లత, నాగరాజుగౌడ్, వెంకటస్వామిగౌడ్, కమలాకర్‌రెడ్డి, కిషోర్, శేఖర్‌గౌడ్, చెవుల మల్లేశం, గౌసొద్దీన్, వహీద్, నర్సింగరావు, రత్నాకర్, దేవేందర్, సంజీవ్, ప్రశాంత్, ధన్‌రాజ్, భిక్షపతి, మీను, మహేశ్, పిట్ల బాబు, సురేందర్, కిషన్‌గౌడ్, తదితరులున్నారు.

# ఈదురుగాలుల బీభత్సం

- వడగండ్ల వానతో రాలిన వడ్లు, కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- దెబ్బ తిన్న మామిడి
- రైతన్నకు భారీగా నష్టం



గంభీరావుపేట : రాజుపేట కొనుగోలు కేంద్రంలో నిలిచిన వరద నీరు



ముస్తాబాద్ : వడగళ్ల వానకు పూర్తిగా దెబ్బతిన్న వరి చూపుతున్న రైతు

ముస్తాబాద్, ఏప్రిల్ 18 : ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన కురవడంతో మామిడి కాయలతో పాటు పంట చేతికచ్చే దశలో వడ్లు నేలరాలాయి. ధాన్యం రాశులు తడిసిపోయాయి. ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం కురిసిన వడగండ్ల వానతో వరి పంట చేతి కందే తరుణంలో తీవ్ర నష్టం చేసిందని రైతులు కంట నీరు పెట్టుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని మోహినికుంట, మద్దికుంట గ్రామాల్లో వరి పంటలు, మామిడి తోటలకు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. ఈదురుగాలులకు మద్దికుంట గ్రామంలో చెట్లు నేలకొరిగి ఇబ్బందులు ఏర్పడ్డాయి. అప్పులు చేసి పంటలు వేశామని చేతి కందే తరుణంలో నేలపాలై నష్టం వచ్చిందని ముస్తాబాద్‌కు చెందిన ఎలుసాని దేవయ్య, మద్దికుంటకు చెందిన కదిరి దేవరాజు, గూడ శ్రీనివాస్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### గంభీరావుపేటలో..

గంభీరావుపేట, ఏప్రిల్ 18: మండలంలోని కొత్తపల్లి, రాజపేటతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. చేతికి వచ్చిన వరి పంట నేల రాలింది. కొత్తపల్లిలో సుమారు 250 ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగింది. రాజుపేట కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఈదురు గాలులతో నర్మాలలో రోడ్డు పక్కన ఇరువైపులా చెట్లు విరిగి పడడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

## ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి

వేములవాడ, ఏప్రిల్ 18: ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరిగా చేయాలని జిల్లా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ నాగమల్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రపంచ వ్యాయామ దినోత్సవం సందర్భంగా వైద్యులు వ్యాయామ శాలలో వ్యాయామం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి రోజూ వ్యాయామం చేయడం ద్వారా అనేక జబ్బుల నుంచి మనం రక్షించబడతామన్నారు. బీపీ, మధుమేహం, గుండె జబ్బుల నివారణకు ప్రతిరోజూ వ్యాయామం ఎంతో అవసరం అవుతుందని తెలిపారు. ఇక్కడ వైద్యులు చీకోటి సంతోష్, ఆనంద రెడ్డి, అనిత, దీప్తి, నామాల ప్రదీప్, సంతోష్ చారి, ఉపాధ్యాయులు మాడిశెట్టి మహేశ్, సంతోష్, జలపాల వెంకటయ్య, రాజశేఖర్ రెడ్డి తదితరులున్నారు.

# ప్రతి ఇంటి నుంచీ సభకు వెళ్దాం

- బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు



రుద్రంగిలో రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాయకులు

రుద్రంగి, ఏప్రిల్ 18: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతి ఇంటి నుంచీ తరలివెళ్లి.. మన బలగమెందో చూపిద్దామని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు కార్యకర్తలంతా కలిసి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనను ప్రజలు మరోసారి కోరుకుంటున్నారని తెలిపారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో చల్మెడ సమావేశమై, రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ఏడాదిన్నర కావొస్తున్నా.. ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టి కాలం గడుపుతున్నదని విమర్శించారు. అనంతరం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ వివాహం ఇటీవల జరుగగా, నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు గంగం మహేశ్, మాడిశెట్టి అనందం, చెప్యాల సంజీవ్, జమీలాబేగం, చెప్యాల గణేశ్, తలారి నర్సయ్య, దుబ్బ రవి, కాదాసు లక్ష్మణ్, ఉప్పులూటి గణేశ్, కొడగంటి శ్యామ్, గొల్లెం నర్సింగ్, మరిగడ్డ సతీశ్, గెంటె ప్రశాంత్, కర్ణవత్తుల దేవేందర్, బోయిని చంద్రయ్య, గంగరెడ్డి, మోహన్, పెద్దులు, బాబా, మణిదీప్, మల్లేశం పాల్గొన్నారు.

# గులాబీ దళ బలం చూపిద్దాం

- రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలివెళ్దాం
- జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు



మండల కేంద్రంలో చలో వరంగల్ సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 18: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లి గులాబీ దళ బలం, బలగాన్ని చూపిద్దామని రాజన్న సిరిసిల్ల జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వరంగల్ పోస్టర్‌ను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డితో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల గుండెల నుంచి పుట్టిన గులాబీ జెండాను ఎవరూ విడదీయలేరన్నారు. రజతోత్సవ సభకు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కేవలం అధికారం మాత్రమే కోల్పోయిందని.. రెట్టింపు స్థాయిలో మళ్లీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావొస్తున్నా చేసిందేమీ లేకపోవడంతో ప్రజలు ప్రభుత్వాన్ని ఛీకొడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి, నాయకులు కేవీఎన్‌రెడ్డి, పరశురాం, మీసరగండ్ల అనిల్, అంజయ్య, అనిల్, వెంకటేశం, భాస్కర్, రవీందర్ గౌడ్, సతీశ్, రఘు, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్లీనరీని విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ ఇన్‌చార్జి వెంగళ శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 18: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 21న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి వెంగళ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్లలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం 250గజాల ఇంటి స్థలం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ఐడీ కార్డులు అందజేయడంతో పాటు స్వాతంత్ర ఉద్యమకారులుగా గుర్తించి రూ.25వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో తొలి ప్రాధాన్యం కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నప్పటికీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్‌తో నిర్వహిస్తున్న ప్లీనరీ సమావేశాన్ని ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ప్లీనరీకి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుడు ఆకునూరి శంకరయ్య, వీ భాస్కర్, కందుకూరి రామాగౌడ్, వెంగళ లక్ష్మణ్, మామిడాల రమణ, బింగి ఇజ్జగిరి, పోరండ్ల రమేశ్, సిరిపురం గంగరాజం, వేముల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి

- నార్కోటిక్స్ ఎస్పీ రాంరెడ్డి



అటెండర్‌ను సన్మానిస్తున్న నార్కోటిక్స్ ఎస్పీ రాంరెడ్డి

వీర్నపల్లి, ఏప్రిల్ 18: విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని నార్కోటిక్స్ ఎస్పీ భూక్యా రాంరెడ్డి నాయక్ అన్నారు. మండలంలోని సీతారాం నాయక్ తండా గ్రామ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు తిరుపతి జాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి గ్రామంలో చదువుకుని ఉన్నతస్థాయికి ఎదిగిన అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఇక్కడ మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఎస్ఈ రాములు నాయక్, డీవైఎస్‌వో రాందాస్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్, గర్జనపల్లి పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాకేశ్ గౌడ్, మాజీ సర్పంచులు రవినాయక్, శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Dhadi Mallaiah, S/o. Ilaiah, Aged 45 Yrs, Occ: Business, R/o. 1-7-124, Gandhi Nagar, Vemulawada Town & Mandal, Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The open place belongs to the delapi dated H.No. 1-7-100, Area: 91 sq.yds, or 76.08 Sq.Mts, situated at Gandhi Nagar Locality, Vemulawada Town & Mandal, Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: Road
South: House of O. Shobharani
East: Road
West: open place of Javvaji Balaraju

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Guggilla Pranay, S/o. Laxmi Narayana, Aged 29 Yrs, Occ: Business, R/o. 3-90/A, Ragudu v/o Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The open place, Area: 393.25 sq.yds, or 328.79 Sq.Mts, in Sy.No. 1229F/1/2, situated at Ragudu, Sircilla M.C & Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: 12' - Road
South: New House of Guggilla Kanukaiah
East: Open Place of Guggilla Lachaiah
West: Open Place of Guggilla Mallaiah Yadava

Sd/- **R. Jagadishwer Rao,** Advocate
Nizamabad. Cell No: 98480 94409.

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SIRCILLA**
**S.O.P. No. 10 of 2024**

Between:
1. Burra Sridevi, W/o. Srinivas
2. Nerella Aruna, W/o. Ramesh
3. Papagari Shobha, W/o. Thirupathi

...Petitioners

And

1. The Assistant P.F. Commissioner (Pension), Regional Office, Karimnagar
2. In Re (whomever so concerned)

...Respondents

PETITION U/SEC. 372 OF THE INDIAN SUCCESSION ACT, 1925 FOR GRANT OF SUCCESSION CERTIFICATE

**NOTICE**

Whereas the above-named Petitioners have filed a petition under **Section 372 of the Indian Succession Act, 1925,** seeking the grant of a **Succession Certificate** in respect of the **Provident Fund (ROC Amount Rs. 88,900/-)** standing in the name of Late Parkala Laxmi (Employee **PF A/c No. AP/5208/13382,** PPO No. **AP/KRN/20900**) payable by the **Assistant Provident Fund Commissioner (Pension), Regional Office, Karimnagar (Respondent No.1)**

It is hereby notified that any person(s) having objections to the grant of the Succession Certificate may file their claims/objections before the **Hon'ble Senior Civil Judge, Sircilla, within 21 days** from the date of publication of this notice. If no objections are filed, the Court may proceed to grant the certificate as prayed for.

Date: 18-04-2025 Place: Sircilla

Sd/- **Kailash Kumar Siraswal,** Advocate
Sircilla. Cell: 95531 51430

## పోలీస్ విధులకు ఆటంకం : ఒకరి అరెస్ట్

ఇల్లంతకుంట, ఏప్రిల్ 18 : మండలంలోని జవారుపేట గ్రామంలో ఈ నెల 16న రాత్రి 11:45 గంటలకు పెళ్లి బరాత్‌లో తల్వార్ పట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ఒకరిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, జవారుపేట గ్రామానికి చెందిన యువకుడు గౌరవేణి శ్రీకాంత్ జేసీబీ నడుపుతూ జల్సాలకు అలవాటు పడ్డాడు. కొద్దినెలల క్రితం గురుద్వార్ వెళ్లినప్పుడు తల్వార్ కొనుగోలు చేసి తన వద్ద భద్రపరిచి ఉంచుకున్నాడన్నారు. గ్రామంలో పెళ్లి బరాత్ జరుగుతుండగా అతను కరీంనగర్ వెళ్లి చింతకుంట వద్ద మహీంద్ర కార్ కిరాయికి తీసుకుని వచ్చి పెళ్లి బరాత్‌లో తల్వార్‌తో ప్రజలను భయాందోళన కలిగించాడు. కానిస్టేబుల్ కుంట శ్రీనివాస్ వారించగా దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించాడని, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. శుక్రవారం తాళ్లపెల్లి గ్రామ శివారులో కార్‌పై వస్తున్న శ్రీకాంత్‌ను పట్టుకోగా అందులో తల్వార్, కత్తి ఉందని వెంటనే పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి సీజ్ చేసి శ్రీకాంత్‌ను రిమాండ్‌కు తరలించామన్నారు.

## జల్సాలతో జీవితాన్ని అంధకారం చేసుకోవద్దు

ముస్తాబాద్, ఏప్రిల్ 18 : యువత జల్సాలకు అలవాటు పడి జీవితాలను అంధకారం చేసుకోవద్దని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి తెలిపారు. శుక్రవారం ముస్తాబాద్ ఠాణాలో ఏర్పాటు చేసిన సమావేశంలో దొంగతనం కేసులో సీఐ మొగిలి ముగ్గురు నిందితుల వివరాలు వెల్లడించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఐకేపీ శుభోదయం సమైక్య సంఘం గోదాం నుంచి గత ఫిబ్రవరిలో లక్షల విలువైన ఐచర్ ట్రాక్టర్, ఖాజాల కుట్టు మిషన్లు దొంగిలించిన ఘటనలో ముగ్గురు నిందితులైన ముస్తాబాద్‌కు చెందిన మహమ్మద్ షాదుల్లా (29), దావిరెడ్డి నరేందర్‌రెడ్డి (29), సిద్దిపేటకు చెందిన మహమ్మద్ సమీర్ (22)ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. నిందితులు దొంగిలించిన ఐచర్ ట్రాక్టర్, ఖాజా కుట్టుమిషన్లతోపాటు దొంగతనానికి వినియోగించిన మూడు సెల్‌ఫోన్లు ఇండికా కారును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీరికి సహకరించిన మరో నిందితుడు రావురూకుల మల్లేశం పరారీలో ఉన్నాడన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 18: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని ఏఐటీయూసీ ఆఫీసులో అన్ని కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న హక్కుల్ని తుంగలో తొక్కి 29 లేబర్ చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులను రోడ్డుపాలు చేసే విధంగా చేయడం సిగ్గుచేటన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ నాయకులు అజ్జా వేణు. కడారి రాములు. సిఐటియు నాయకులు కోడం రమణ, ఎల్లారెడ్డి, కార్మిక నాయకులు గొట్టె రుక్మిణి, బీఆర్టీయు నాయకులు పోరండ్ల రమేష్, వేముల చెన్నయ్య, వెంగల వెంకటేష్, కార్మిక నాయకులు సోమిశెట్టి దశరథం, రాములు, ప్రసాద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## 'చలో వరంగల్'పై విస్తృత ప్రచారం





బొప్పాపూర్‌లో వాల్ పెయింటింగ్‌ను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 18: బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇంటింటా కరపత్రాలు పంచుతూ, గోడలపై వాల్‌రైటింగ్ రాస్తూ.. అన్నివర్గాల ప్రజలను సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నారు. ఈ క్రమంలో బొప్పాపూర్‌లో రజతోత్సవ సభకు రావాలంటూ వేసిన వాల్‌పెయింటింగ్ అందరినీ ఆకర్షిస్తున్నది. సదరు పెయింటింగ్‌ను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, నాయకులతో కలిసి పరిశీలించారు. అంతకుముందు గ్రామ నాయకులతో వారు సమావేశమయ్యారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే సభను పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు మొడుసు దేవరెడ్డి, భీమేశ్, సుధాకర్‌రావు, సత్యం ఉన్నారు.

# రాజన్న ఆలయంపై ఏసీబీ నజర్!

- పలు విభాగాల్లో జరుగుతున్న తీరుపై అంతర్గత పరిశీలన
- గత తనిఖీల్లో బయటపడిన వారి చర్యలపై కూడా ఆరా

వేములవాడ, ఏప్రిల్ 18: వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న పరిణామాలపై ఏసీబీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిసింది. శుక్రవారం పలువురు ఏసీబీ అధికారులు వేములవాడ రాజన్న ఆలయానికి చేరుకొని బృందాలుగా అంతర్గతంగా పరిశీలించినట్లు సమాచారం. అయితే ఇటీవల కాలంలో తలనీలాల అప్పగింత, టెండర్ల వ్యవహారం, ఇతర విభాగాల్లో కీలకంగా ఉన్న ఓ అధికారి తీరిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిసింది. గతేడాది ఆగస్టులో జరిగిన తనిఖీల్లో బయటపడిన లోపాలపై ఎత్తి చూపిన విధానంలోనూ సంబంధిత అధికారులపై ఏం చర్యలు తీసుకున్నారోనని ఆరా తీసినట్లు తెలిసింది.

### బద్ది పోచమ్మ, నాంపల్లి గుట్టపై దృష్టి

వేములవాడ రాజన్న ఆలయ అనుబంధ ఆలయాలైన బద్ది పోచమ్మ ఆలయం, నాంపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంపై కూడా అధికారులు దృష్టి సారించినట్లు తెలిసింది. గత తనిఖీల్లో మిగిలిన ఈ రెండు విభాగాలను కూడా పరిశీలించనున్నట్లు సమాచారం. ఇప్పటికే బద్దిపోచమ్మ ఆలయంలో జరుగుతున్న పరిణామాలు వాటిపై సమగ్రంగా వివరాలు సేకరించినట్లు తెలిసింది.

### గతేడాది ఆగస్టులోనూ తనిఖీలు

వేములవాడ రాజన్న ఆలయంలో 2024 ఆగస్టు 22, 23 తేదీల్లో రెండు రోజులపాటు ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. బృందాలుగా ఏసీబీ అధికారులు తనిఖీల్లో పట్టుబడిన లోపాలను కూడా ఎక్స్ వేదికగా బహిర్గతం చేశారు. ఇందులో ప్రధానంగా మిగిలిన జీడిపప్పు, నెయ్యి, టెండర్లలో అవకత అవకలు, పాత ధరకే వస్తువుల కొనుగోలు, కల్యాణ కట్టలో భక్తుల నుంచి వసూలు తదితర లోపాలను ఎత్తిచూపుతూ ఎక్స్‌వేదికగా రాష్ట్ర ఏసీబీ శాఖ ప్రకటించింది. అయితే సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కూడా ఏసీబీ నివేదిక పంపినట్లు సమాచారం. ఇందులో రాజన్న ఆలయ అధికారులు వారిపై ఏ చర్యలు తీసుకున్నారనే అంశంలో కూడా అంతర్గతంగా పరిశీలించినట్లు సమాచారం. ఈ విషయమై ఆలయ ఈవో వినోద్ రెడ్డిని వివరణ కోరగా తన వద్దకు ఏ అధికారులు రాలేదని, సంబంధిత అధికారుల సమాచారం కూడా తమకు లేదని తెలిపారు.

## కానిస్టేబుల్ రాజశేఖర్‌కు డాక్టరేట్ అందజేత

వేములవాడ రూరల్, ఏప్రిల్ 18 : వేములవాడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజశేఖర్‌కు ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటీ ఢిల్లీ, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆర్గనైజేషన్ అమెరికా ఆధ్వర్యంలో డాక్టరేట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, యువ ఫౌండేషన్ ద్వారా యువతకు పోలీస్, ఆర్మీ, స్టాఫ్ సెలక్షన్ కోసం ఉచితంగా శిక్షణను అందజేయడంతోపాటు రక్తదానం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడంతో సంస్థ డాక్టరేట్‌ను అందజేసిందన్నారు. దాదాపు 8 సంవత్సరాల నుంచి ఉచిత శిక్షణ ఇస్తున్న కానిస్టేబుల్ రాజశేఖర్‌కు డాక్టరేట్ రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. హైదరబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీలో జరిగిన కార్యక్రమంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటీ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేశ్ చేతుల మీదుగా డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.

# కాంగ్రెస్ అక్రమ కేసులకు బెదిరేదిలేదు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 18: ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు బెదిరేదిలేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా భీంగల్‌లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అడిగిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీచార్జి దురదృష్టకరమన్నారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. అదే విధంగా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రొటోకాల్ పాటించలేదని అధికారులను నిలదీసిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటన్నా రు. ప్రజల పక్షాన సమస్యలపై నిలదీసిన బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించ డం, దాడులకు దిగడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ హామీలు అమలుచేసే వర కు ఉద్యమిస్తామని తెలిపారు. సమావేశంలో మట్ట శ్రీనివాస్, అనిల్, శ్రీకాంత్, గాజుల మహే శ్, రాకేశ్, శ్రీనివాస్ రావు, నరేశ్, వెంకటేశ్, రా జు, సాయి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇంకెంత వరకు విస్తరణ?

- వంద అడుగుల రహదారి సరిపోదా!
- ఇప్పటికే ఉన్న భూమి మొత్తం పోయింది
- అధికారులపై స్థానికుల ఆగ్రహం



పట్టణంలోని రెండో బైపాస్ రహదారిలో కొలతలు వేస్తున్న అధికారులు

వేములవాడ, ఏప్రిల్ 18: రెండో బైపాస్ రహదారి విస్తరణలోనే భూములు కోల్పోయామని, మరోసారి రహదారి విస్తరణకు భూములు ఎలా తీసుకుంటారని అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని రెండో బైపాస్ రహదారిలో మూలవాగు వంతెన నుంచి ఖబ్రస్తాన్ వరకు మాస్టర్ ప్లాన్‌లో భాగంగా రహదారి విస్తరణ కోసం నాలుగుశాఖల అధికారులు కొలతలు వేశారు. మొదట మూలవాగు వంతెన అమరవీరుల స్తూపం జంక్షన్ అభివృద్ధి, మొదటి, రెండో బైపాస్ రహదారులలో కూడా కొంత రహదారిని విస్తరించాలని ప్రతిపాదన ఉండేది. అయితే రెండో బైపాస్ రహదారిని వాహనాల రాకపోకలకు అనుగుణంగా దాదాపు సూపర్ మార్కెట్ వరకు విస్తరిస్తుండగా దుకాణాలు, నివాసాల యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ దుకాణాలను కొలతలు వేస్తే ఊరుకోమని అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. దాదాపు రెండు గంటల పాటు వాగ్వాదం జరిగింది. అక్కడికి ఆర్డీవో రాజేశ్వర్ చేరుకొని యజమానులతో మాట్లాడారు. ప్రస్తుతానికి తాము అంచనాలు మాత్రమే రూపొందిస్తున్నామని, తుది నివేదికలు అధికారులు నిర్ణయిస్తారని సహకరించాలని కోరారు. రూపొందించిన అలైన్‌మెంట్‌లో భాగంగా వంద అడుగుల మేరకు తీసుకొని కొలతలు వేస్తుండడంతో తమకు తీవ్ర నష్టం కలుగుతుందని, దీనిపై స్పష్టత వచ్చాకే ముందుకు సాగాలని అధికారులను నిర్వాసితులు నిలదీశారు.

## డీఎస్పీ విచారణ

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 18: గుండారం గ్రామంలో డీఎస్పీ కే చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం అట్రాసిటీ కేసు విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం రాస్నంకు చెందిన మక్తమ్ భవితకు 2014లో ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామానికి పండుగు దేవేంద్రతో పరిచయం ఏర్పడింది. ఇరు కుటుంబాల సమ్మతితో 2016లో పెండ్లి చేసుకోగా, ప్రస్తుతం వీరికి ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కుటుంబ సభ్యులతోపాటు భర్త వ్యవహారశైలిలో మార్పు లేకపోవడంతో గత మార్చిలో వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్‌లో భర్తపై పిర్యాదు చేయగా, అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ మేరకు డీఎస్పీ కే చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గుండారంలో విచారణ జరిపారు.

## మ్యాన్ పవర్ టెండర్ రద్దు చేయాలి

వేములవాడ, ఏప్రిల్ 18: రాజన్న ఆలయంలో లక్కీ డ్రా ద్వారా నిర్వహించిన మ్యాన్ పవర్ టెండర్లు వెంటనే రద్దు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పెంటబాబు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒకే వ్యక్తిని మూడు సంస్థల ద్వారా ఎలా అనుమతిస్తారని, నిబంధనలో లేని విధంగా ఎలా లక్కీ డ్రా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించి స్థానికులకు అవకాశం ఇవ్వాలన్న వినతిని పట్టించుకోకపోగా, నిబంధనలను కూడా పాటించని అధికారులపై చర్యలు తీసుకొని టెండర్‌ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## స్వశక్తి భవన నిర్మాణానికి భూమిపూజ

వీర్నపల్లి, ఏప్రిల్ 18: మండల కేంద్రంలో రూ.40 లక్షలతో నిర్మించనున్న మహిళ స్వశక్తి భవన నిర్మాణానికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా శుక్రవారం భూమిపూజ చేశారు. అనంతరం అక్కడి నుంచి లాల్‌సింగ్‌తండాలో మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి, త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

కోనరావుపేట, ఏప్రిల్ 18 : కొండాపూర్, వెంకట్రావుపేట, సుద్దాలలో వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. మామిడిపల్లి గ్రామంలో వివిధ కారణాలతో చికిత్స పొందిన వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నేతలు గంగాధర్, సంతోష్, వంశీకృష్ణ, మల్లేశం, మందాల శ్రీనివాస్ తదితరులున్నారు. అలాగే నిమ్మపల్లి గ్రామంలో బీరప్ప ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ గోగు ప్రతాపరెడ్డి, డీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 'చిన్న' బోయిన గన్నీ బ్యాగు!

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 18: యాసంగి పంటను ఓ వైపు బ్రోకర్లు యథేచ్ఛగా తీసుకుపోతుంటే సర్కారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రెండు రోజుల క్రితమే కొనుగోళ్లు ప్రారంభం కాగా గన్నీ బ్యాగుల సైజ్ చిన్నగా మారడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని కిషన్‌దాస్‌పేట కొనుగోలు కేంద్రంలో 42 కిలోలు తూగాల్సిన బ్యాగులో 36.700 కిలోలకే నిండిపోవడంతో రైతులు కొంత ఇబ్బందికి లోనయ్యారు. ఏపీఎం మల్లేశంకు ఫిర్యాదు చేయగా ఇంటి నుంచి సంచులు తెచ్చుకోవాల్సిందిగా చెప్పినట్లు రైతులు చెప్పారు. దీనిపై ఏపీఎం మల్లేశంను వివరణ కోరగా కొత్తగా వచ్చిన గన్నీ బ్యాగులు కొంత సైజ్ తగ్గిన విషయం తన దృష్టికి వచ్చిందని, బొప్పాపూర్, కిషన్‌దాస్‌పేట, అక్కపల్లిలో మాత్రమే ఫిర్యాదులు వచ్చాయని మిగతా చోట్ల ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.